

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



బుధవారం 20 నవంబర్ 2024 4 పేజీలు


# పంచాయతీ పోరులో భారీగా ఆశావాహులు




- అధికార పార్టీలో కొత్త చేరికలతో మారనున్న సమీకరణాలు
- అంగ అర్థ బలమే స్థానిక పోరులో కీలకం
- ఇప్పటికే ప్రచారాన్ని ముమ్మరం చేసిన అభ్యర్థులు
- కులాల వారీగా సర్వేలు, సమావేశాలు, తాయిలాలు
- రెబెల్ అభ్యర్థులతో ప్రధాన పార్టీలకు చుక్కలే
- మేము సైతం అంటున్న యువత

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

రానున్న పంచాయతీ పోరు రసవత్తరంగా సాగనుంది. ప్రభుత్వం ఓటరు జాబితా ప్రకటన తుది దశకు చేరడంతో పంచాయతీ ఎన్నికలకు ఆశావహుల సంఖ్య భారీగానే పెరగనుంది. తాజా మాజీ సర్పంచ్‌ల పదవీ కాలం జనవరిలో ముగిసిన నేపథ్యంలో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పంచాయతీ నిర్వహణ కొనసాగుతుంది. ఇక అధికార పార్టీ ఆకర్ష్ పేరుతో బీఆర్ఎస్ నుండి వలసలు పెరగడంతో పాత కొత్త కలయిక తో జాబితా చాంతాడులా మారింది. స్థానిక పోరు పార్టీ గుర్తు పై పోటీ లేకున్నా పంచాయతీ పోరు లో ప్రధాన పార్టీ ల మధ్యనే ఉండనుంది.



## పల్లెల్లో మొదలైన ప్రచారం

పంచాయతి పోరుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఆశావహులు గ్రామాల్లో చాప కింద నీరులా ప్రచారాన్ని మొదలు పెట్టారు. అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా నేనున్నా అంటూ ఆర్థిక సహాయం చేయడంలో ముందు వరుసలో (మిగతా 2లో)



## రైతుల పండించిన వరి ధాన్యాన్ని అధికారులు వెంటనే కొనుగోలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి**

రైతులు పండించిన వరి ధాన్యం ను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం దోమకొండ మండలం అంచనూర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, సబ్ సెంటర్, సమగ్ర కుటుంబ సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)



## వరుస దొంగతనాలతో అలజడి..

- తాళం వేసిన ఇళ్లకు కన్నం ..
- భయాందోళనలో ప్రజలు.. పోలీసులకు సవాల్‌గా మారుతున్న చోరీలు..



**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న దొంగతనాలతో అలజడి మొదలైంది. ఆర్మూర్ మున్సిపల్ పరిధి కోటార్మూర్ గ్రామంలో వరుసగా రెండు రోజులు గుర్తు తెలియని దొంగలు చోరీలకు పాల్పడ్డారు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడడం గమనార్హం. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శనివారం అర్ధరాత్రి కోటర్మూర్ కు చెందిన మొయినుద్దీన్ ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డ విషయం తెలిసిందే. అయితే మళ్లీ సోమవారం తెల్లవారు జామున కోటర్మూర్‌కు చెందిన ఎస్టీఓ తాజుద్దీన్ ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చొరబడి ఇంట్లో ఉన్న 10 తులాల బంగారం,5 తులాల వెండి, లక్ష రూపాయల నగదును దోచుకు పోయారు. ఇంట్లో ఉన్న బీరువా తాళాలు పగలగొట్టి వస్తువులను చిందరవందర చేశారు. బంగారం, వెండి, నగదుతో పరారయ్యారు. రెండు రోజుల్లో జరిగిన చోరీలో బాధితులకు చెందిన సుమారు 19 విలువచేసే బంగారు వెండి ఆభరణాలు, లక్ష 30 వేల నగదు ఎత్తుకెళ్లారు. దీంతో రెండు కుటుంబాల సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గుర్తు తెలియని దొంగలు (మిగతా 2లో)



## సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలి

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**సూర్య మాక్లూర్**

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే ఆన్లైన్ లో ఓపీఎంఎస్ వివరాలను నమోదు చేసేలా పక్కాగా (మిగతా 2లో)



# పంచాయతీ పోరులో భారీగా ఆశావాహులు

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తున్నారు. ఉదయం నుంచే అవ్వా బాగున్నావా అక్కా బాగున్నావా అంటూ పలకరింపుతో ప్రచారం చేస్తున్నారు. స్వతంత్రంగా పోటీ చేసే వారు ప్రధాన పార్టీల అధిష్ఠానం ఆశీస్సులు ఉన్నవారు ప్రచారం లో ముందుండగా రిజర్వేషన్ సమీకరణాల కోసం కొందరు వేచి చూసే ధోరణి లో ఉన్నారు.

**పార్టీలో చేరికలతో అసమ్మతి**

అధికార కాంగ్రెస్ పార్టీ లో చేరికలతో పంచాయతి పోరుకు పాత కొత్త ల కలయిక పార్టీలను ఇరకాటం లోపెట్టాయి.అధిష్ఠానం ఆశీస్సులు మాకంటే మాకేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. పదేళ్ల అధికారం లేకున్నా పార్టీకి విధేయంగా ఉన్నామని మాకే అవకాశము ఇవ్వాలని కొందరు అభ్యర్థులు కోరితే, టికెట్ హామీ పై వచ్చినట్లు కొత్త వారు చెప్పటంతో అధిష్ఠానం నిర్ణయం ఎవరికి అనుకూలంగా ఉంటుందో నని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేత పంచాయతి పోరులో అభ్యర్థుల మధ్య పోటీ విషయంలో భేదాభిప్రాయలు రావడం తో పార్టీ కి రాజీనామా చేయడం పోటీ తీవ్రత ను తెలుపుతుంది.

**కులాల వారీగా సర్వేలు సమావేశాలు**

పోటీలో ఉండే అభ్యర్థులు తమ గెలుపోటములు నిర్ణయించే ప్రధాన సర్వేలైన కుల గణన సర్వే నిర్వహించి, తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ఆయా సంఘాలతో సమావేశమవుతున్నారు.కుల సంఘాల వారీగా తాయిలాల ను ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. ఏదీ ఏమైనా స్థానిక పోరు గ్రామాలలో ఎన్నికల వేడి పెంచింది ఆశావాహులు ఓటర్లను ఇప్పటి నుంచే ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తుది పోరులో ప్రజల అశీస్సులు ఎవరికి ఉంటాయో వేచి చూడాల్సిందే..

# బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి

## - ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**సూర్య కామారెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సదా శివనగర్ మండల కేంద్రంలో తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు. 1) ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలి. 2) ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని



అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలి. 3) ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలి. 4)అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం భూమిని ఇవ్వాలి. 5) అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలి. ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పు ను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర్ మండల కమిటీ అధ్యక్షులు కవీన్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ మహారాజ్, జిల్లా కమిటీ కోశాధికారి గంగరాజు మహారాజ్, ఉత్నూర్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బాలయ్య మహారాజ్, తీర్మన్ పల్లి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సత్యం మహారాజ్ లు ల్గొన్నారు.

# ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో బాల్కొండ నియోజక వర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు మాట్లాడుతూ తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఇప్పటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. 1917 నవంబర్ 19 నా జన్మించారన్నారు. అంతర్జాతీయ విద్యా సంస్థల్లో నే కాకుండా, ప్రముఖ విద్యా సంస్థల్లో విద్యా నభ్యసించిన నేపథ్యం కలిగిన ఇందిరా గాంధి,. కొలంబియా యూనివర్సిటీ నుంచి విశిష్ట ప్రశంశ పత్రం అందుకోన్నారని తెలిపారు. అంతేగాకుండా స్వాతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొన్నరన్నారు. 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, మళ్ళీ 1980 లో 4 వ పర్యాయం ప్రధాన మంత్రిగా పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం పి పి శివలింగు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పుప్పాల అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, ఎ ఎం సి డైరెక్టర్ మహిపాల్, లద్ద గంగాధర్, జైడి చిన్న గంగారాం,కుదురుపాక ప్రవీణ్, నసీర్, అజ్మద్, కడపటి రాజేశ్వర్, నాగభూషణం, కడపటి రమేష్, తక్కురి సతీష్, జైడి పెద్ద గంగారాం, నూతుల రాజేందర్, గురువయ్య, సుధాం, తదితరులు పాల్గొన్నారు.

# మోతాదుకు మించి యాంటీ బయోటిక్స్ వినియోగించద్దు

**సూర్య- భిక్కనూర్**



మోతాదుకు మించి యాంటీ బయోటిక్స్ మాత్రలను వినియోగించవద్దని, మండల వైద్యాధికారి దివ్య చెప్పారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో యాంటీ బయోటిక్స్ వినియోగంపై ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ సలహా మేరకు యాంటీబయోటిక్స్ మందులు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తున్న అధికారి వెంకటరమణ, నర్సింగ్ ఆఫీసర్ చైతన్య, పల్లె ధావఖాన డాక్టర్ ప్రశాంత్, ఫార్మసిస్టు స్వామి, ల్యాబ్ టెక్నీషియన్ వనస్రి, డీఈవో సిద్ధార్థ్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సాఫీగా సాగుతున్న కుటుంబ సర్వే..లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారుల ఆదేశం

**సూర్య ఆర్మూర్**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే సాఫీగా సాగుతోంది. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మామిడిపల్లి గ్రామాలతో పాటు, మండలం నియోజకవర్గంలోని గ్రామాల్లో ఇంటింటి సర్వే లో సిబ్బంది పాల్గొంటున్నారు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ అనంతరం ప్రతి ఇంటికి కార్డును అందించే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆర్మూర్ పట్టణంలోని 36 వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్ కమిషనర్ రాజు ఆదేశం మేరకు సర్వేను ఎనుమరేటర్లు వేగవంతం చేశారు. పట్టణంలోని 14 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు ఈ సందర్భంగా ఎనిమరేటర్ అశోక్, ఏవో షాబాజ్ అహ్మద్, బిల్ కలెక్టర్ దినేష్, సాబీర్ ఖాన్ తదితరులున్నారు. అదేవిధంగా మండలంలోని కోమన్ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే ను సూపర్వైజర్, ఎంఈఓ రాజాగంగారాం పరిశీలించారు. గ్రామంలో 523 కుటుంబాలకు గాను 489 కుటుంబాల సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. సర్వేలో పంచాయతీ సెక్రటరీ నవీన్, ఎనుమరేటర్లు రమేష్, జ్యోతి, కారోబార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. సమగ్ర కుటుంబ సర్వే తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ విషయమై ఆశావాహుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ ల కోసం ఇప్పటి నుండే గెలుపు విషయంలో ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు.



# వరుస దొంగతనాలతో అలజడి..

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లకు వేసిన తాళాలను పగలగొట్టి చోరీలకు పాల్పడడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పక్కా ప్రణాళికతో గుర్తు తెలియని దుండగులు తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిసర ప్రాంతాల్లోని తెలిసిన వ్యక్తులే చోరీలకు పాల్పడుతు న్నారేమోనని అనుమానిస్తున్నారు. కాగా పోలీసులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసి నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అయితే ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆయా కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని తమ జాగ్రత్తలో తాము ఉండాలని, గస్తీ దళాలను సైతం ఏర్పాటు చేసుకోవాలని సిఐ సత్యనారాయణ గౌడ్, ఎస్ఐ ఇంద్రకరణ్ రెడ్డి లు సూచించారు.

# సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షణ చేయాలన్నారు. మాక్లూర్ మండలం ఒడ్డాట్ పల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం ఎంత, రైస్ మిల్లులకు ఎంత పరిమాణంలో ధాన్యం రవాణా చేశారు,బిల్లులు చెల్లింపులు ఏ మేరకు జరిగాయి తదితర వివరాలను నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించిన అనంతరం రైస్ మిల్లుల వద్ద ఎక్కడైనా తరుగు, కడ్తా పేరిట కోతలు అమలు చేస్తున్నారా అని రైతులను ఆరా తీశారు. ఇప్పటివరకు అలాంటిదేమీ లేదని,కొనుగోలు కేంద్రాల్లోనూ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని రైతులు తెలిపారు.ఏఈఓ ధ్రువీకరణ పత్రాన్ని జతపరుస్తూ, ఆన్లైన్ లో సన్న ధాన్యం వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని, సరిపడా గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచుకోవాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే సింహభాగం ధాన్యం సేకరణ జరిగినందున,కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.కలెక్టర్ వెంట డీసీఓ శ్రీనివాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,తదితరులు ఉన్నారు.

# రైతుల పండించిన వరి ధాన్యాన్ని అధికారులు వెంటనే కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం ను ప్రతీ రైతు నుండి కొనుగోలు చేయాలనీ, ధాన్యం తేమ శాతం పరిశీలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం ను తూకం వేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీ వెంటనే చేయాలని, రైతులకు రెండు.మూడు రోజుల్లో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం సబ్ సెంటర్ ను పరిశీలించి రోగులకు అందిస్తున్న ఇన్ పేషెంట్ రిజిస్టర్ లను నిర్వహించాలని తెలిపారు. నాణ్యమైన చికిత్సలు అందించాలని వైద్యులకు తెలిపారు. అనంతరం సమగ్ర ఇంటింటి సర్వే తీరును పరిశీలించి ప్రతీ యొక్క కుటుంబంలోని వ్యక్తుల వివరాలను సేకరించి పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్, సంజయ్ రావు, మండల ప్రత్యేక అధికారిని జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**సూర్య -భిక్కనూర్**

భిక్కనూరు పట్టణ కేంద్రంతో పాటు రామేశ్వర్ పల్లి, జంగంపల్లి,పెద్ద మల్లారెడ్డి ఆయా గ్రామాలలో తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు సూర్యకాంత్ రెడ్డిలు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే ఆయా గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, రామేశ్వర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏలేటి రమేష్ రెడ్డి, శశికుమార్, చేపూరి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వినోద్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ చేపూరి రాజు, సీనియర్ కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం కృషి చేస్తుంది

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి**

తెలంగాణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 2024 సందర్భంగా మంగళవారం రోజున స్థానిక కళాభారతి లో రాష్ట్ర స్థాయి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారు అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలపై కళాకారులు ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశ పెట్టిన పథకాల పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాదని తెలిపారు. మహిళాశక్తీ కార్యక్రమం క్రింద మైక్రో ఎంటర్ ప్రైసెస్, పాడి పరిశ్రమ, క్యాంటీన్ లో నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలో 423 ధాన్యం కొనుగోలు



కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల సంక్షేమం కోసం పండించిన వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నదని , సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500/- బోనస్ ఇవ్వడం జరుగుచిన్నదని తెలిపారు. ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా అంతడుపుల నాగరాజు బృందం చే కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూ.లకే వంటగ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణ మాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తున్నదని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నాదని తెలిపారు. అనంతరం అంతడుపుల నాగరాజు కళా బృందాలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ పోరాట యోధులు, పోతారాజులు, బతుకమ్మ వంటి వాటిపై నృత్య ప్రదర్శనలు, ప్రజా ప్రభుత్వం పిలిచింది, ప్రజా పాలన వచ్చింది అనే అంశాలపై నాటికలను సుమారు 75 మంది కళాకారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళలు, పాఠశాల విద్యార్థినులు , తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి తర్వాత పొలాలను కాల్చవద్దు

**సూర్య- బిక్కనూర్**



రైతులు వరి ధాన్యం కోసిన తర్వాత పంట మార్పిడి కోసం పొలాలలో ఉండే వరి కొయ్యలను కాల్చివేస్తున్నారని, దీని ద్వారా భూమిలో ఉండే సేంద్రీయ ఎరువులు కుశించుకుపోతాయని,ఏడిఏ అపర్ణ చెప్పారు. మంగళవారం మండల కేంద్రం శివారులో స్థానిక రైతు జనార్దన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పించారు. వరి పంట కోసిన తర్వాత మళ్లీ పంటలు వేసినప్పుడు వరి కొనలను కాల్చావద్దని, కాల్చడం ద్వారా మళ్లీ పంట వేసినప్పుడు దిగుబడి తగ్గుతుందని, ఈ విషయాన్ని వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని రాధారెడ్డి, ఏ ఈ ఓ వినోద్ గౌడ్, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

### సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన

## తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని మచాపూర్ గ్రామం లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ,ఎల్లారెడ్డి తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ మంగళవారం పరిశీలించారు , ఎన్యూ మారేటర్ నమోదు చేస్తున్న సర్వే వివరాలను పరిశీలించారు. తప్పులకు ఆస్కారం లేకుండా వివరాలను నమోదు చేయాలని ఎన్యు మారెటర్ కు పలు సూచనలు చేశారు,ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది , ఎన్యూమరెటర్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ టౌన్ అధ్యక్షులు బెస్తచ ంద్ర.మేకల నర్సింలు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి. మాజీ వార్డ్ నెంబర్ ఇమ్రాన్ అలీ.కొప్పుల నరేష్. గ్రామ గ్రామ యూత్ అధ్యక్షులు ముస్తాక్ అలీ. ఉపాధ్యక్షులు . ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రవీణ్. దొబ్బలదుర్గం. దొబ్బల భీమయ్య. మహిళా అధ్యక్షురాలు దొబ్బల సుగు. మోతే పోశవ్వ. రామిగల గంగయ్య. చిట్యాల సాయిలు. పాల్గొన్నారు

## సర్వే ఆన్లైన్లు ఎంట్రీ ఎన్యుమరేతర్స్ సూపర్ విసుర్లు కు అవగాహన..

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని రైతు వేదిక యందు సోషల్ ఎకనామిక్ సర్వే ఆన్లైన్లు ఎంట్రీ గురించి ఎన్యుమరేతర్స్ సూపర్ విసుర్లు కు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కర్యక్రమం లో ఇంచార్జి యం.పి.డి.ఓ. రఘురాం యం.ఇ.ఓ. పూర్ణ చందర్ రావు.డి.టి . సంతోషి అందరూ ఎన్యుమరేతర్స్ సూపర్ విసుర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ప్రవీణ్ కుమార్ చంద్ర ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

## పాలకుల విధానాల మూలంగానే బీడీ కార్మికులకు పెన్షన్లు రావడం లేదు.

**సూర్య ఎడపల్లి**



కార్మికులు ఓట్లు వేసి గెలిపించిన పాలకుల మూలంగానే బీడీ కార్మికులకు వచ్చేటటువంటి పెన్షన్లు, సంక్షేమ పథకాలు అమలు రాకుండా పోతున్నాయని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన (టి యు సి ఐ) జిల్లా ఉపాధ్యక్షులు బి. మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు ఎడపల్లి మండల కేంద్రంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులకు రాజీనామా చేసిన తర్వాత ఇచ్చేటటువంటి పెన్షన్ పాత పద్ధతిని మార్చి కొత్త నిబంధనలను తీసుకురావడం మూలంగా ప్రస్తుతం బీడీలు చేస్తున్న కార్మికులకు పెన్షన్లు రావడం లేదని, పాత పద్ధతి ప్రకారమే పెన్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల కష్టార్జితమైనటువంటి పీఎఫ్ డబ్బులను పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం , దీని మూలంగా కార్మికులు రిటైర్మెంట్ తర్వాత వారికి రావాల్సినంత పిఎఫ్ రిటైర్మెంట్ అందే విధంగా, గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేశారని, ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బి. మల్లేష్ పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఏ ఐపి కె ఎం ఎస్ జిల్లా నాయకులు జి. సీతారాం, బీడీ కార్మిక సంఘం మండల నాయకులు భాగ్య, లక్ష్మి, ఉమా, షరీఫా, గంగామణి, ఎర్రక్క, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**సూర్యమాక్లూర్**

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ సోమవారం పట్టుకున్నారు.రెవెన్యూ అధికారి వివరాల ప్రకారం మండలంలోని గుంజీలి శివారులో గల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నరన్న పక్క సమాచారం మేరకు ఇసుక మాఫియాపై దాడి చేసి ఒక్క ట్రాక్టర్ ను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందన్నారు.ఇసుక రవాణాపై విచారణ చేసి చట్ట ప్రకారం 5,500 ఫైన్ వేసినట్లు తహశీల్దార్ ఆకుల శేఖర్ తెలిపారు.

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘురాం కి గౌరవ సన్మానం..

**సూర్య రాజంపేట**

రాజంపేట్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రఘురాం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. సెక్రటరీలు స్థానిక ప్రజాప్రతినిధులు రఘురాం ని గౌరవ సన్మానం చేస్తూ ఆయన సేవలకు ప్రశంసలు తెలిపారు.

## డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

**సూర్య నాగిరెడ్డి పేట్**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సామాజిక ఆర్థిక సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంపీడీవో ప్రభాకర్ చారి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మాట్లాడుతూ గత వారం పది రోజులుగా మండలంలోని అన్ని గ్రామాలలో ఎనుమారేటర్లు నిర్వహించిన సామాజిక ఆర్థిక సమగ్ర కుటుంబ సర్వే డాటాను అంతర్జాలంలో నమోదు చేయడానికి డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు.మండలంలో ఇప్పటివరకు 90% సర్వే పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.డాటా ఎంట్రీ సక్రమంగా నమోదు చేసి పొందుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ డాటా ఎంట్రీ ఆపరేటర్లు శివకుమార్,చిరంజీవి,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా మాజీ మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమసాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంచి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ... భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి,దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్ మాట్లాడారు మాజీ మహిళా ప్రధాని ఇందిరాగాంధీని ఆమె చేసిన సేవలను కొనియాడారు ఇప్పటికీ గ్రామాల్లో ఇందిరమ్మను దేవతగా కొలుస్తున్నట్లు ఆయన ఉద్ఘాటించారు ఈ కార్యక్రమంలో,మండల యూత్ అధ్యక్షులు సంతోష్ నాయక్, మైనారిటీ మండల అధ్యక్షులు గఫ్ఫార్, నాయకులు షేకవత్ అలీ,ప్రకాష్,మహిపాల్, అజ్మీరా నగేష్, సుదాసంజీవులు, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వే తో అట్టడుగు స్థాయి కులాలకు న్యాయం జరుగుతుంది.

**సూర్య ఎల్లారెడ్డి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,ఆరోగ్య సమగ్ర కుటుంబ సర్వే తో అట్టడుగు కులాలకు న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్లు దక్కుతాయని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి అన్నారు మంగళవారం ఎల్లారెడ్డి మండలంలోని జంగమయపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. అధికారులతో పాటు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మా రెడ్డి రజిత వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలోని ప్రతి వ్యక్తి వివరాలను సేకరించి తప్పకుండా సర్వే చేయాలని ఆమె అన్నారు. తప్పులకు ఆస్కారం లేకుండా వివరాలు నమోదు చేయాలని ఎన్యుమరేటర్ కు సూచించారు.సమగ్ర కుటుంబ సర్వేతోనే రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ఉన్న కులాలు, ఇతర పేదలు ఆర్థికాభివృద్ధి చెంది రాజకీయంగా, సామాజికంగా రాణిస్తారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం, ఆర్.ఎం.పి డాక్టర్ గంగారం,ఎన్యు మరేటర్,సిబ్బంది తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య నాగిరెడ్డి పేట్**

మండలంలోని జలాల్పూర్ గ్రామ తాండూర్ సొసైటీ డైరెక్టర్ సిద్ధిరాంరెడ్డి సతీమణి అనారోగ్య కారణంతో పక్షం రోజుల కిందట మృతి చెందారు.అట్టి విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి.మృతురాలు జ్యోతి ద్వాదశ దినకర్మలో వేడుకల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.మాజీ ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్దయ్య,జనరల్ సెక్రెటరీ మంగలి యాదగిరి,మాజీ జెడ్పిటిసి కాశీ నారాయణ,ఆత్మకూరు మాజీ ఎంపీటీసీ మోతే శ్రీనివాస్,మాజీ సర్పంచులు దారబోయిన కృష్ణ,చెట్టుకింద శ్రీనివాస్,మాల్తుమ్మెద సొసైటీ డైరెక్టర్ రాజిరెడ్డి,నాయకులు దుర్గా రెడ్డి,సంతోష్ గౌడ్, జితేందర్ రెడ్డి,విజయ్ కుమార్,కాంతారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ 4వ వార్డు దేవునిపల్లికి చెందిన బి. ఆర్. ఎస్ సీనియర్ నాయకుడు నాగం రాజయ్య తల్లి బాల కిష్టవ్వ ఇటీవలే మరణించారు మరణించిన విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని దేవునిపల్లి గ్రామానికి చేరుకొని వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట వారి బారాస అనుచరులు ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, కళ్యాణి మాజీ సర్పంచ్ రఘువిర్ గౌడ్, తో పాటు తదితర మాజీసర్పంచ్లు, మండల బి.ఆర్.ఎస్ నాయకులు, నాగం సురేందర్, ప్రజాప్రతినిధులు బంధువులు ఉన్నారు.